పాఠశాలలో నాణేల ప్రదర్శన

బోధ్, జూలై 19 : సోనాలలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం 40 దేశాల కరెన్సీ, నాణేలు ప్రదర్శించారు. ఆయా సందర్భాల్లో విడుదల చేసిన మహానీయుల, జయంతి, వర్ధంతిలా నాణేలు, నిజాం నాటి నాణేలు, బ్రిటిష్ వారి నాణేలు, మొగల్ పాలకుల అక్బర్ నాటి రాగి నాణేలను విద్యార్థులకు వివరించారు. చరిత్రను నాణేల ద్వారా భావితరాలకు అందించడమే తన ఉద్దేశమని అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ బాశెట్టి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గీతవాణి, శ్రావణి, నర్సయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ఎదులాపురం, జూలై 19 : మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిర్ర దేవేందర్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మెరుగు చిరంజీవి, మంతెన కాంతారావు ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ ఖమర్ అహ్మద్‌కు కలిసి వినతిపత్రం అందజేశారు. కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కలిసిన వారిలో మున్సిపల్ యూనియన్ సలహాదారులు గాజంగుల చంద్ర శేఖర్, జిల్లా సహాయ కార్యదర్శి నారాయణ రెడ్డి ఉపాధ్యక్షుడు కె.ఊశన్న తదితరులు. ఉన్నారు.

క్రీడాకారులను సన్మానించిన కలెక్టర్ రాజర్షి షా

ఎదులాపురం, జూలై 19 : జాతీయస్థాయి ఆర్చరీ పోటీలకు ఎంపికైన ఆదిలాబాద్ రూరల్‌మండలంలోని చించుఘట్ ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థులను కలెక్టర్ సన్మానించారు. ఈమేరకు శుక్రవారం కలెక్టరేట్‌లో పోటీలకు ఎంపికైన క్రీడాకారులు మడావి రూపా, పెందుర్ శ్రీజలకు జిల్లా ఎస్పీ గౌష్ ఆలం, ఐటీడీఏ పీవో ఖుష్బుగుప్తాలతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో డీడీ దిలీప్‌కుమార్, జిల్లా గిరిజన క్రీడాల అధికారి కోరెడ్డి పార్థసారధి ఉన్నారు.

ఆదివాసీల సంస్కృతిని కాపాడుకోవాలి

ఇంద్రవెల్లి, జూలై 19 : ఆదివాసీ గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని రగల్ జెండా ఆశయ సాధన కమిటీ మండల ప్రధానకార్యదర్శి మెస్రం నాగ్‌నాథ్ అన్నారు. శుక్రవారం మండలంలోని సాకేర(బీ)రోడ్డులో ఆదివాసీ గిరిజనుల ఆధ్వర్యంలో నూతన జెండాను ఏర్పాటు చేశారు. ఆదివాసీ గిరిజన సంస్కృతి సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు

ఎదులాపురం, జూలై 19 : కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రజాపాలన ద్వారా దరఖాస్తులను స్వీకరించారు. గత సంవత్సరం డిసెంబర్ లో ప్రారంభమైన ప్రజాపాలనలో అనేక మంది 200 యూనిట్ల కరెంట్, రూ.500 గ్యాస్ సబ్సిడికి దరఖాస్తులు చేసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్, కలెక్టరేట్‌లోని సీపీవో కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ మాట్లాడుతూ..ఆన్లైన్ నమోదులో తప్పులు దొర్లడంతో ప్రతి మూడు నెలలకు ఒకసారి స్పెషల్ కౌంటర్ల ద్వారా దరఖాస్తులను స్వీకరించేలా ప్రణాళికలు చేశారు. ఇందులో భాగంగానే మున్సిపల్ కార్యాలయంలో ప్రజాపాలన కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. రద్దీని దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ రాజర్షి షా మరో కౌంటర్‌ను కలెక్టరేట్లోని సీపీవో కార్యాలయంలో గురువారం సాయంత్రం కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో మున్సిపల్ సిబ్బంది ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న కరెంట్, గ్యాస్ కోసం తప్పులుంటే అప్పటికప్పుడు ఆన్లైన్లో కలెక్టర్ లాగిన్‌ద్వారా సిబ్బంది అక్కడిక్కడే నమోదు చేస్తున్నారు. ప్రజలు పథకాల అమలు కోసం కౌంటర్లలో వారి దరఖాస్తులను అందించాలని కోరారు.

ప్రైవేటుకు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాలు

నిర్మల్ చైన్‌గేట్, జూలై 19 : ప్రైవేటుకు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాలు నడుస్తున్నాయని ఏసీడీపీవో నాగలక్ష్మి అన్నారు. నిర్మల్ పట్టణంలోని బాగులవాడ రెండో కేంద్రంలో అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సావిత్రి, రజనీదేవి, టీచర్లు రత్నమాల, శకుంతల ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రతను పాటించాలి

- సీజనల్ వ్యాధులపై అవగాహన
- జిల్లా మలేరియా అధికారి ఎం శ్రీధర్
- జిల్లాలో ఫ్రైడే డ్రైడే పాల్గొన్న కార్యక్రమాల్లో అధికారులు

ఆదిలాబాద్ పట్టణంలో కరపత్రం అందజేస్తున్న అధికారులు

నిర్మల్ చైన్‌గేట్ : డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఉప వైద్యాధికారి

ఎదులాపురం, జూలై 19 : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాల పరిశుభ్రతను పాటించాలని జిల్లా మలేరియా అధికారి మెట్‌పెల్లి వార్ శ్రీధర్ అన్నారు. పూత్లిబౌలి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఫ్రై డే డ్రై డేలో భాగంగా పట్టణంలోని నేతాజీ చౌక్‌లో డీవైఎస్‌వో వెంకటేశ్వర్లుతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. కాలనీలోని ఇంటింటికి తిరుగుతూ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కూలర్లు, పూల కుండీలలో ఉన్న నీటిని తొలగించారు. అదేవిధంగా సీజనల్ వ్యాధుల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తమ పాటల ద్వార అవగాహన కల్పిస్తూ చైతన్యపరిచారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి ఎం శ్రీధర్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో దోమల కారణంగా వ్యాధులు వ్యాపిస్తాయని, అందువల్ల వాటి వృద్ధిని అరికట్టేందుకు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ సానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేందర్, సీవో నవీన్‌కుమార్, ఏఎన్ఎం, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్మల్ చైన్‌గేట్, జూలై,19 : వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉప వైద్యాధికారి రాజేందర్ అన్నారు. డ్రైడే కార్యక్రమంలో భాగంగా నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట, మహాలక్ష్మివాడ, పలు ప్రాంతాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్యాధికారి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ భోజన్న, మహేందర్, రాములు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్మల్ అర్బన్, జూలై 19 : నిర్మల్ పట్టణంలోని 42 వార్డుల్లో శుక్రవారం ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని బంగల్‌పేట్, చింతకుంట వార్డుతో పాటు ఇతర వార్డులో ఆరోగ్య సిబ్బంది ఇంటింటా తిరుగుతూ ఇంటి పరిసరాలను పరిశీలించి డ్రమ్ములు, కూలర్లు, టైర్లలో నిలిచిన నీటిని తొలగించారు. కౌన్సిలర్లు గంద్రత్ రమణ, బిట్లింగ్ నవీన్ తదితరులున్నారు.

భీంపూర్, జూలై 19 : పీహెచ్‌సీ పరిధిలోని టేకిడిరాంపూర్, కరంజి, అంతర్గాం తదితర గ్రామాలలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బంది వాడల్లో తిరుగుతూ నిలువ ఉన్న నీటిని తీయించారు. ఇక్కడ హెచ్‌ఈవో లింగంపల్లి జ్ఞానేశ్వర్, సూపర్‌వైజర్ గంగాధర్, సిబ్బంది ఉన్నారు.

జైనథ్, జూలై 19 : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని మండల వైద్యులు నయనత, సుచల సూచించారు. శుక్రవారం డ్రైడేలో భాగంగా జైనథ్, గిమ్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని బెల్గాం, గూడ గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి మందులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో అనిత, ఏఎన్ఎం పద్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు

నిర్మల్ అర్బన్, జూలై 19 : నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్ కాలనీలో శుక్రవారం మున్సిపల్ అధికారుల ఆదేశాల మేరకు స్థానిక మహాలక్ష్మీ వాడలో మున్సిపల్ సిబ్బంది పారిశుధ్య పనులు నిర్వహించారు. కాలనీలో డ్రైనేజీలను శుభ్రం చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బిట్లింగ్ నవీన్ తదితరులున్నారు.

అవగాహన కల్పించాలి

ఇంద్రవెల్లి, జూలై 19 : వర్షాకాలం ముగిసే వరకు గ్రామాల్లో పర్యటించి పరిశుభ్రతపై ప్రజలను అప్రమత్తం చేసి, శుభ్రతపై అవగాహన కల్పించాలని ఇంద్రవెల్లి గ్రామపంచాయతీ ఈవో సంజీవరావ్ అన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

ఇంద్రవెల్లి, జూలై 19 : వర్షాకాలంలో ప్రబలే వ్యాధులపై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఏజెన్సీ అదనపు డీఎంహెచ్‌వో కుడిమేత మనోహర్ అన్నారు. శుక్రవారం మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలతోపాటు వసతిగృహంలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈవో తుల్సిరాం, ఎస్‌యువో గోకుల్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఉన్నారు.

అల్ఫోర్స్‌లో అట్టహాసంగా మాక్ పోలింగ్

నిర్మల్ చైన్‌గేట్, జూలై 19 : నిర్మల్ పట్టణంలోని అల్ఫోర్స్ పాఠశాలలో అట్టహాసంగా మాక్‌పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ అధినేత వి.నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కు చాలా విలువైందని తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఓటు హక్కు వినియోగించుకుని మంచి సమర్థత గల నాయకులను ఎన్నుకొంటే దేశాభివృద్ధి జరుగుతుందని తెలిపారు.

సీడీవోను అభినందించిన ఏపీపీ

భైంసా, జూలై, 19 : భైంసా కోర్టు హెడ్ కానిస్టేబుల్ పాండునాయక్‌ను అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అరుశుక్రవారం అభినందించారు. ఇటీవల తానూరులో హిట్ అండ్ రన్ కేసులో నిందితుడిని పట్టుకోవడంలో చురుగ్గా వ్యవహరించారు.

మంగళ్ పాండే జయంతి

కుంటాల, జూలై, 19 : కుంటాలలోని శాంతినికేతన్ విద్యానిలయంలో శుక్రవారం స్వాతంత్ర్య సమర యోధుడు మంగల్‌పాడ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. 1857లో బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సిపాయిల తిరుగుబాటుకు దారి తీసిన సంఘటనలో కీలకపాత్ర మంగళ్ పాండే వహించారని ప్రిన్సిపల్ సంతోశ్ అన్నారు.

రుచికరమైన భోజనం వడ్డించాలి

నార్నూర్, జూలై 19 : విద్యార్థులకు రుచికరమైన భోజనం వడ్డించాలని తహసీల్దార్ జాడి రాజలింగం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలుర పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పరిసరాలను పరిశీలించారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యంపై దృష్టి సారిస్తూ, నాణ్యమైన విద్యనందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఇక్కడ ఉపాధ్యాయులు ఉన్నారు.

విద్యార్థికి రూ. 2000 అందజేత

దస్తురాబాద్, జూలై 19 : పదోతరగతి పరీక్షల్లో మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థి త్రిషకి బదిలీపై వెళ్ళిన హిందీ పండిట్‌రాలు విజయ లక్ష్మి రూ.2 వేల రూపాయాలను విరాళంగా అందజేసి అభినందనలు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నత స్థానంలో స్థిర పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం గంగాధర్, రాష్ట్ర పీఆర్‌టీయూ అసోసియేట్ అధ్యక్షుడు కోట వేణు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం

నార్నూర్, జూలై19 : ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు ఆనారోగ్యం బారినపడకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని గాదిగూడ వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం గాదిగూడ మండలం చిత్తగూడ కొలాం సాటిలైట్ పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. 35మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. హెచ్‌ఈవో పవార్ రవీందర్, హెల్త్ అసిస్టెంట్ బాపురావ్, సిబ్బంది ఉన్నారు.

ముదిరాజ్‌లను బీసీ(ఏ)లో చేర్చాలి

తాంసి, జూలై 19 : అత్యంత వెనుకబడిన ముదిరాజ్ కులస్తులను బీసీ(ఏ)లో చేర్చాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి సలేంద్ర శివయ్య కోరారు. శుక్రవారం మండల నాయత్ తహసీల్దార్ విష్ణు జాదవ్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారాయణ మండలాధ్యక్షులు గుగ్లిళ్ల పొచ్చన్న, బీసీ యువ జన విభాగం అధ్యక్షుడు దారవేణి రాఘవేంద్ర, రమాకాంత్, స్వామి పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత

బోధ్, జూలై 19 : అన్ని రంగాల్లో వెనుకబడిన ముదిరాజులను బీసీ(ఏ)లో చేర్చాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బోధ్ తహసీల్దార్ సుభాష్ చందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ మండలాధ్యక్షులు జుంగాల భోజన్న, ప్రధాన కార్యదర్శి నాయుడు శ్రీనివాస్, కోశాధికారి మహిపాల్, మండల మాజీ అధ్యక్షులు సున్నపు శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ సంబురాలు

జైనథ్(బేల), జూలై 19 : బేల మండలంలోని చప్రాల గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు రుణమాఫీ సంబురాలను రైతులు, నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్‌రావ్, యూత్ కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రుపేష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ మండలాధ్యక్షులు సంజయ్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఇదే పాఠశాలలో చదివి ఎమ్మెల్యే అయ్యాను

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ఇచ్చోడ, జూలై 19 : ఇచ్చోడ ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో చదివి ఈ రోజు ఎమ్మెల్యే అయ్యానని, విద్యార్థులు కష్టపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్‌జాదవ్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యేను విద్యార్థులు ఘన స్వాగతం పలకగా, ఉపాధ్యాయులు ఆయనను శాలువాతో సన్మానించారు. మొదటగా వన మహోత్సవంలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, అటవీ శాఖాధికారులతో కలిసి మొక్కలు నాటారు. డ్రీమ్ సొసైటీ వారు పలు పాఠశాలలకు అందజేసిన సైన్స్ కిట్లను అందజేశారు. ఇచ్చోడకి చెందిన సోమన్‌పెల్లి భోజన్నకు మంజూరైన రూ.36వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో ఉదయ్‌రావ్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డి పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

దస్తురాబాద్ : మొక్కలు నాటుతున్న అంగన్‌వాడీ టీచర్,విద్యార్థులు

దస్తురాబాద్, జూలై 19 : మొక్కలు నాటి సంరక్షించడం మనందరి బాధ్యత అని ఐసీడీఎస్ సుపర్‌వైజర్ రాధ అన్నారు. మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో శుక్రవారం వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సుపర్‌వైజర్ రాధతో పాటు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, విద్యార్థులు మొక్కలు నాటి నీటిని అందించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కుంటాల, జూలై, 19 : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వన మహోత్సవం సందర్భంగా ఇన్‌చార్జీ ప్రధానోపాధ్యాయులు నాగనాథ్, విద్యార్థులు మొక్కలు నాటారు. సిబ్బంది రతన్ కుమార్, మారుతి, సగ్గం గంగాధర్, లక్ష్మణ్, భూమన్న, చిన్నారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

దాతను కలిసిన క్రీడాకారిణి

తలమడుగు, జూలై 19 : నేపాల్‌కు వెళ్లడానికి ఆర్థిక సహాయం అందజేసిన దాత ముడుపు మౌనిష్ రెడ్డిని శుక్రవారం క్రీడాకారిణి ఎం.సవిత కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని కజ్జర్ల గ్రామానికి చెందిన శ్రీనివాస్ కూతురు ఎం.సవిత సౌత్ ఇండియన్ టార్గెట్ బాల్ చాంపియన్‌షిప్ 2024 కు నేపాల్‌కు సెలెక్ట్ అయింది. నేపాల్‌కు వెళ్లడానికి వారి ఆర్థిక ఇబ్బందులు కలగడంతో తిరుమల ఫిల్లింగ్ స్టేషన్ అధినేత ముడుపు మౌనిష్ రెడ్డిని కలిశారు. ఆయన రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఎం.సవిత నేపాల్‌లో జరిగిన టార్గెట్ బాల్ గేమ్‌లో ప్రతిభ కనబర్చి తృతీయ ఉమెన్ కప్ ప్రైజ్ గెలిచింది. ఆదిలాబాద్‌కు రాగానే ముడుపు మౌనిష్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపింది.

కేజీబీవీలో మధ్యాహ్న భోజనం పరిశీలన

పెంబి, జూలై 19: మండలంలోని మంద పల్లి కేజీబీవీ పాఠశాలను శుక్రవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు సందర్శించి మధ్యాహ్న భోజనం, మౌలిక వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మరుగుదొడ్లు సక్రమంగా లేవన్నారు. అలాగే పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు అరవింద్, విజయ్, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

గురుపౌర్ణమి ఉత్సవాలు ప్రారంభం

బాసర, జూలై 19 : బాసర సరస్వతీ అమ్మవారి ఆలయంలో గురుపౌర్ణమి ఉత్సవాలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. మొదటి రోజు మంగళవాయిద్యాలతో వ్యాసాలయ ప్రవేశం శాంతిపాఠము, దీక్షా సంకల్పం, విఘ్నేశ్వర పూజ, స్వస్తిపుణ్యావచనం, రుత్విగ్వరణం, మంటపారాధన, కలశస్థాపన దేవతాస్థాపన, వేదపారాయణ నీరాజ మంత్ర పుష్పాదులు అగ్ని ప్రతిష్టాపన స్థాప్యదేవతా సరస్వతీ మహోమాదులు ఆలయ వైదిక బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకులకు ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు రామారావుపటేల్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రామ్‌రావుపాటేల్

వాసవిలో ఆషాఢ మాస సంబురాలు

వాసవి పాఠశాలలో ఆషాడ మాస సంబరాల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు

కుంటాల, జూలై, 19 : మండలంలోని కల్లూరు వాసవి హైస్కూల్‌లో ఆషాడ మాసం యొక్క విశిష్టత తెలియజేస్తూ కార్యక్రమాలు నిర్వహించారు. ఆషాడ మాసంలో గోరింటాకును సాంప్రదాయ పద్ధతిలో తయారు చేయడాన్ని విద్యార్థులకు నేర్పించారు. మరిపోతున్న మన సంస్కృతి సంప్రదాయాల భావి తరాలకు గుర్తు చేస్తూ ఆషాడ మాస విశేషాలు తెలియజేశారు. ఇక్కడ కరస్పాండెంట్‌లు జానకిరామ్, హరి ప్రసాద్, ప్రిన్సిపల్ బోయి సాయిలు, శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే

ఉట్నూర్, జూలై 19 : విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం రాత్రి స్థానిక కొమురంభీం ప్రాంగణంలోని ఐటీఐ కళాశాలను, క్రీడా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సమస్యలను అడిగితెలుసుకున్నారు. అనంతరం వారితోనే సంహపంక్తి భోజనాలు చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న మెనూ ప్రకారం భోజనం అందించాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

అత్యుత్తమ సేవలు అందించాలి

దస్తురాబాద్, జూలై 19 : విధులు ఎక్కడ నిర్వర్తించిన అత్యుత్తమ సేవలు అందించాలని కాంప్లేక్స్ హెచ్ఎం టీ గంగాధర్, పీఆర్‌టీయూ రాష్ట్ర అసోసిసేట్ అధ్యక్షుడు కోట వేణులు అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు విజయ లక్ష్మి, మంహేంద్ర చారి, పీఈటీ నవీన్, జూనియర్ అసిస్టెంట్ సందీప్ బదిలీపై వెళ్ళారు. శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, శాలువా కప్పి సన్మానించారు.

మాజీ జడ్పీటీసీకి సన్మానం

తలమడుగు, జూలై 19 : మండలంలోని రుయ్యాడి గ్రామంలో తాజామాజీ జడ్పీటీసీ గోక గజేశ్ రెడ్డిని శుక్రవారం నాయకులు, అధికారులు సన్మానించారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. కార్యక్రమంలో నిర్మల్ జిల్లా డీపీఆర్‌వో ఎల్చల విష్ణు వర్ధన్, ఓరగంటి సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఎ.శివదాస్, ఎ.వి జేందర్, ఎ.దాసు, హోంగార్డ్ నర్సయ్య, డి.పోచ్చన్న, ఎల్.ప్రవీన్ రెడ్డి, జి.సాంబశివ్, జి.సాగర్ రెడ్డి, జి.కమలేష్ రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

OLD AGE HOME

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం।। చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.

NT-325766-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

ఆరోగ్య పరీక్షలు

భీంపూర్, జూలై 19 : భీంపూర్ పీహెచ్‌సీలో శుక్రవారం గిరిగాం ఉపకేంద్ర పరిధి 21మంది గర్భిణీలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నిఖిల్‌రాజ్, హెచ్‌ఈవో జ్ఞానేశ్వర్, సిబ్బంది మేఘ, పూర్ణిమ, సంధ్యారాణి తదితరులు ఉన్నారు.

పరామర్శ

బోధ్, జూలై 19 : బోధ్ తాజామాజీ సర్పంచ్ సురేంద్ యావ్‌కు ఇటీవలే కంటి ఆపరేషన్ అయింది. శుక్రవారం బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ మెడిచెల్మ ప్రవీన్ వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఖానాపూర్ టౌన్, జూలై 19 : తిమ్మాపూర్‌లోని నల్లపోచమ్మ ఆలయ నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడుగా కావలి సంతోశ్, అధ్యక్షుడిగా కల్వకుంట్ల నారాయణ, ప్రధాన కార్యదర్శిగా బక్క శెట్టి లక్ష్మన్, కోశాధికారిగా సిరిపురం నాగరాజు, ఉపాధ్యక్షులుగా బీసీ రాజన్న, ఇస్తారి రాములుతో పాటు కార్యవర్గ సభ్యులు, ముఖ్య సలహాదారులను ఎన్నుకున్నారు.

సర్వీస్ రూల్స్ సాధిస్తాం

ముథోల్, జూలై, 19 : ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధించి విద్యాశాఖలో పూర్తి స్థాయిలో పదోన్నతుల కోసం ఎస్టీయూ కృషి చేస్తుందని సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జుట్టు గజేంధర్ అన్నారు. సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని పలు పాఠశాలలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్య